ప్రజాశక్తి

శనివారం 20 ఏప్రిల్ 2024 8 పేజీలు

కర్నూలు నంద్యాల

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తాం

- ఇండియా వేదిక ద్వారానే దేశ భవిష్యత్తు
- ఎపి న్యాయ్‌యాత్ర సభలలో వైఎస్.షర్మిల

ఆలూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

ప్రజాశక్తి- ఆలూరు/ఆదోని/ఎమ్మిగనూరు

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, ప్రతిరైతు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మల ప్రకటించారు. శుక్రవారం ఎపి న్యాయ యాత్ర బహిరంగ సభలను కర్నూలు జిల్లా ఆలూరు పాత బస్టాండ్ ఆవరణలో, ఆదోని, ఎమ్మిగనూరులో నిర్వహించారు. అంతకు ముందు వైఎస్ షర్మిలకు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి రైతుల కొరకు మద్దతు ధరల స్థిరీకరణ నిధి రూ.3 వేలకోట్లు, పంట నష్టపరిహారాన్ని రూ.4వేల కోట్లు ఏర్పాటు చేస్తామనిచెప్పి నమ్మించి మోసం చేసాడన్నారు. ఆలూరు నియోజక వర్గంలో వేదవతి, నగరడోన రిజర్వాయర్ నిర్మిస్తానని మాటిచ్చిన జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపనలకే పరిమిత మయ్యారన్నారు. రాష్ట్ర అబివృద్ధికి, యువతకు ఉద్యోగాల కొరకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రానికి 10సంవత్సరాల ప్రత్యేక హోదా, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ప్రతి పేదింటి మహిళకు నెలకు రూ. 8,333లు, ఉపాధి హామీ కూలీలకు వార్త 3లో

ఆత్మకూరు, రుద్రవరం, ఆళ్లగడ్డలో వర్షం

- ఎండల నుండి కొంత మేరకు ఉప శమనం
- రుద్రవరంలో కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- ఆళ్లగడ్డలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ఆత్మకూర్/రుద్రవరం/ఆళ్లగడ్డ

ఆత్మకూరు మండలంలో శుక్రవారం సాయంత్రం మూడున్నర గంటల సమయంలో ఒక్కసారిగా భారీ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. 40 డిగ్రీలు పైనే ఉన్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న తరుణంలో వర్షంతో ఒక్కసారిగా ఆత్మకూరు మండలం చల్లబడింది. ఆత్మకూరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిలబడింది.ఈ వర్షం ప్రజలకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగింది.

రుద్రవరం మండలంలోని వార్త 3లో

రుద్రవరంలో వర్షం కురవడంతో రోడ్డుపై నిలిచిన నీరు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- నంద్యాల జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతి ఓటు విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని దఢమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు కోరారు. శుక్రవారం కలెక్టరేట్లో స్వీప్ యాక్టివిటీలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై సంతకాల ప్రచార భారీ ఫ్లెక్సీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భారీ ఫ్లెక్సీపై ముందుగా సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని చైతన్య వంతమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పేందుకు భాగస్వామ్యం కావాలన్నారు. లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాధారణ ఎన్నికలలో ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కలెక్టరేట్లో

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొనాలని కోరారు.

పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

- మాజీ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు
- బిసిలకే ప్రాధాన్యత : జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి
- పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా : ఎంపి అభ్యర్థి బస్తిపాడు నాగరాజు
- 25 ఏళ్ళ చరిత్రను తిరిగి రాద్దాం : ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్

ప్రజాశక్తి- ఆలూరు

అధికారంలోకి వచ్చిన తరువాత కర్నూలు జిల్లాలో పెండింగు ప్రాజెక్టు లను పూర్తి చేసే భాధ్యత నాదని, అందుకు టిడిపి అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీదని మాజీ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆలూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభనుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి అంటేనే వైకుంఠం శ్రీరాములు, ముద్దబసవన్నగౌడ్ గుర్తుకొస్తారని, కార్యకర్తగా జెండామోసి కొన్నేళ్లుగా టిడిపి వెంటే ఉన్న ఈ కుటుంబాలను మరచిపోనని అన్నారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో పోరాడిన కోట్ల సుజాతమ్మకు, వైకుంఠం శివప్రసాద్ ,జ్యోతి, అలాగే కప్పాట్రాల బొజ్జమ్మకు తగిన ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు. జిల్లాలో వార్త 3లో

మాట్లాడుతున్న నారా చంద్రబాబు నాయుడు

రెండో రోజూ మందకొడిగా నామినేషన్లు

- కర్నూలు జిల్లాలో 20, నంద్యాల జిల్లాలో 6 నామినేషన్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

నంద్యాల, కర్నూలు జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం 26 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు పార్లమెంటు స్థానానికి ఒకరు అసెంబ్లీకి మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల వారిగా దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.

కర్నూలు పార్లమెంటు స్థానానికి వార్త 3లో

నామినేషన్ వేస్తున్న నంద్యాల టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

నామినేషన్ వేస్తున్న పత్తికొండ సిపిఐ అభ్యర్థి రామచంద్రయ్య

నామినేషన్ వేస్తున్న కోడుమూరు వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సతీష్

నామినేషన్ వేస్తున్న ఆలూరు వైసిపి అభ్యర్థి విరూపాక్షి

నామినేషన్ వేస్తున్న పత్తికొండ వైసిపి అభ్యర్థి కె.శ్రీదేవి

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి

-పోస్టల్ బ్యాలెట్‌కు నేరుగా ఆర్‌ఒ కు దరఖాస్తు
-పాణ్యం నియోజకవర్గ ఆర్‌ఒ నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

పాణ్యం నియోజకవర్గంలో సమస్యాత్మక , అతి సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి , జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. పాణ్యం నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ స్టేషన్ల లొకేషన్ చేంజ్ చేయుటకు ప్రపోజల్స్ పంపడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి ఇంకా అనుమతులు రాలేదన్నారు. ఈనెల 18వ తారీకు నుంచి 25 వ తేదీ వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందని, 26న స్క్రూటినీ చేయమన్నారు. నామినేషన్ల ఉపసంహరణ 29న ఉంటుందన్నారు. నియోజకవర్గానికి సంబంధించి రెండు నామినేషన్లు దాఖలయ్యాయని అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఇంతవరకు 3488 మంది ఓటర్లు దరఖాస్తు చేసు కున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ కల్లూరు లో ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్‌బ్యాలెట్స్‌ను కూడా స్క్రూటినీ చేస్తామన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి 85 సంవత్సరాలు ఉండి మంచానికి పరిమితమైన వారి నుండి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. అందులో ఇప్పటి వరకు 169 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. కల్లూరు మండలంలో ఎక్కువ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అర్బన్‌లో గత ఎన్నికల్లో తక్కువ పోలింగ్ శాతం అయిందని, అర్బన్ ప్రాంతంలోని ఓటర్లు ఎక్కడ ఉన్న వారి పోలింగ్‌స్టేషన్‌కు వచ్చి ఓటు వేసి పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు.

బిఎల్‌ఒలు ఓటర్లకు తమ ఓటు గురించి కూడా ఫోన్ ద్వారా తెలియజేస్తున్నారు. ప్రతి ఓటర్ బాధ్యతతో ఓటు వేసి పోలింగ్ శాతం పెంచాలన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలనే ఉద్దేశంతో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలు కూడా నిర్వహించామన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో చెక్‌స్టులను ఏర్పాటు చేసి నిరంతరం నిఘాపెట్టామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అనారోగ్యంతో వైసిపి నేత మృతి

ప్రజాశక్తి తుగ్గలి

మండలం పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన ఐసిపి నాయకుడు రాజశేఖర్ రెడ్డి(50) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలం నుండి రాజశేఖర్ రెడ్డి అనారోగ్యానికి గురికావడంతో మూడు రోజుల క్రితం కర్నూలులో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూకోలుకోలేక మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు ఎద్దులదొడ్డి గ్రామంలో శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుటుంబ సభ్యులు సంతాపం తెలిపారు. సొసైటీ చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి, ఐసిపి మండల కన్వీనర్ జిట్టా నగేష్ యాదవ్, సచివాలయం మండల కన్వీనర్ హనుమంతు, మండల నాయకులు సంతాపం తెలిపారు.

రూ 27 లక్షల ప్యాకేజీని పొందిన రవీంద్ర విద్యార్థిని

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ +

రూ.27 లక్షల ప్యాకేజీ తో వాల్ మార్ట్ కంపెనీకి రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని గొల్ల హరిప్రియ ఎంపికయ్యారు. శుక్రవారం వాల్మార్ట్ శంకర్ నిర్వహించిన ఇంటర్న్షనల్ కార్యక్రమంలో భాగంగా బిటెక్ ఇసిఇ తృతీయ సంవత్సరం చదువుతున్న గొల్ల హరిప్రియ భారీ వేతన ప్యాకేజీ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ మోహన్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస మూర్తి అభినందించారు.

ప్రచారం చేస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు రామన్న , తదితరులు

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పాణ్యం నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయిని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు జి. రామన్న అన్నారు. శుక్రవారం కర్నూలు నగరం 29వ వార్డు పరిధిలోని రామకృష్ణనగర్, ఉద్యోగనగర్, కస్తూరి నగర్ ఏరియాలలో అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ... నీతి నిజాయితీతో ప్రజాసేవకు అంకితమై పనిచేసే వ్యక్తులు సిపిఎం నాయకులని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం గౌస్‌దేశాయ్ జిల్లావ్యాప్తంగా సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించారన్నారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసిన వ్యక్తి గౌస్‌దేశాయ్ అని అన్నారు. ఆయనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు మరింత సేవ చేస్తారని పేర్కొన్నారు. జి.యేసు, వై.నగేష్, డి.రాఘవేంద్ర,అబ్దుల్లా, ఎస్. హుస్సేన్‌బాష, రంగప్ప, డి.గోవర్ధన్ స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి..

ప్రజాశక్తి-తుగ్గలి

జాతీయ ఉపాధి హామీ చట్టం కింద జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎపిఒ రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ చట్టంకింద పనులు ప్రారంభించామన్నారు. గ్రామాలలో జాబ్ కార్డు ప్రతి ఒక్కరూ ఈ పనులను వినియోగించుకోవాలన్నారు. సుదూర ప్రాంతాలకి వలసలు వెళ్ళకుండా ఆ గ్రామంలోని ఉపాధి పనులను చేశారన్నారు. ఎండ తీవ్రత వేడిమికి కూలీలకు తారపాల్లు ద్వారా నీడను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా పనులు దగ్గర ఫస్ట్ ఎయిడ్ బాక్స్, నీటి సదుపాయాన్ని కల్పించామన్నారు. జాబ్ కార్డు ఉన్న ఏ ఒక్క కూలి వలసలు వెళ్లకుండా తమ గ్రామంలో జరుగు పనులను నియోగించుకోవాలని కోరారు. వలసలు వెళ్లకుండా ఫీల్డ్ అసిస్టెంట్ జాబ్ కార్డు ఉన్న కూలీలకు పనులు కల్పించాలన్నారు.

మా అభివృద్దే గెలిపిస్తుంది

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ : పత్తికొండ నియోజకవర్గంలోని చేసిన అభివృద్దే గెలిపిస్తుందని పత్తికొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం నామినేషన్ వేసిన అనంతరం పత్రికా విలేకరులతో ఆమె మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో పత్తికొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఆ అభివృద్దే మా గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో పేద ప్రజలకు వద్దకు వెళ్లి నిత్యవసర సరుకులు ,వారికి కావలసిన వైద్య సదుపాయాలు కల్పించామని అన్నారు. గ్రామాలలో గడపగడపకు తిరిగి సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసి మౌలిక వసతులతో తీర్చిదిద్దామని అన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకు చేసిన అభివద్ధి కనబడడం లేదని అన్నారు. వారికి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. మే 13న జరిగే పోలింగ్ లో ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి, ఎంపి బివై రామయ్య కు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీవై రామయ్య, మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు వెన్నపూస రవీంద్రారెడ్డి, కెడిసిసి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, హోసూరు వైసిపి నాయకులు బనగాని శ్రీనివాసులు బళ్లారి మోహనకృష్ణ పాల్గొన్నారు...

భారీ ప్రదర్శనతో డాక్టర్ సతీష్ నామినేషన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలునగరంలో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం శుక్రవారం కోడుమూరు వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ నామినేషన్ వేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాదంతో నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. డాక్టర్ సతీష్‌ను ఆశీర్వదించేందుకు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చారు. డాక్టర్ సతీష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కుడా చైర్మన్ శ్రీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కోరారు. కర్నూలు ఆర్‌డిఓ ఆఫీసు ,రహదారులు జనసంద్రంగా మారాయి. జై జగన్ అంటూ నినాదాలతో చిల్డ్రన్ పార్కు ఆవరణ మార్మోగింది. మాజీ ఎమ్మెల్యేలు మణిగాంధీ. కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు వేలాది సంఖ్యలో హాజరయ్యారు. స్వచ్ఛంధంగా వచ్చిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సిపిఎం నాయకులకు ప్రజల విజ్ఞప్తి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పాణ్యం నియోజకవర్గ పరిధిలో 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ సూర్యనారాయణ నగర్, సదాశివ నగర్,డిష్ ఏరియాలలో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం నగర కార్యదర్శి టి .రాముడు. మాజీ కార్పొరేటర్ ఎన్.అలివేలు, సి.గోవిందు. డి. లక్ష్మన్న, డి.అబ్దుల్ దేశాయ్, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్, ఎన్.సత్యం , ఐద్వా జిల్లా నాయకురాలు కెఎస్.పద్మ వార్డు పార్టీనాయకులు ఎం.జమ్మన్న. ఎం.జానీ. సిపిఐ నాయకులు అన్వర్ బాషా ల తోకలిసి ఇంటింటి ప్రచారం చేశారు. నాయకులు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్‌లో కల్లూరు కాలనీలు విలీనమై 25 సంవత్సరాలు గడిచిన నేటికీ రోజు తాగేందుకు మంచినీళ్లు లేకపోవడం చాలా దారుణమని అన్నారు. గతంలో సిపిఎం తరపున ఎంఏ. గఫూర్ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో తాగునీటి అవసరాల కోసం ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారని, పైప్ లైన్ల నిర్మాణం చేసి ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు శతవిధాల ప్రయత్నించారన్నారు. తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలకు రోజూతాగునీరు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయిని గెలిపించడం ద్వారా తాగునీటి కష్టాలు తీరుతాయని అన్నారు. పర్యటన చేస్తున్న నాయకులకు చెత్త చెదారంతో పూడుకపోయిన డ్రైనేజీ కాలువలను ప్రజలు చూపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ,కార్పొరేటర్లు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. సిపిఎం నాయకురాలు అనసూయమ్మ , గుర్రప్ప, నయీమ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులకు ప్రజల విజ్ఞప్తి

మాట్లాడుతున్న ఆర్‌టిఐ రాష్ట్ర కార్యదర్శి జయన్న

ఆర్‌టిఐ విఘాతాలకు తగిన శిక్ష విధించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజ్ఞావంతులు ఆర్‌టిఐ కమిషనర్లతో దరఖాస్తుదారులకు న్యాయం జరుగుతుందని సమాచార హక్కు పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి జయన్న తెలిపారు. శుక్రవారం కర్నూలు నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో ఎస్‌సి, ఎస్‌టి,బిసి మైనార్టీ మహిళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జయన్న మాట్లాడుతూ పారదర్శకంగా పరిపాలిస్తూ ప్రజలకు జవాబుదారీగా మెలగాల్సిన పాలకులు జనం కళ్ళు కప్పి చీకటి బాగోతాలకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. భారతదేశంలో 2022 జూలై నుంచి 2023 జూన్ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 27 సమాచార కమిషనర్లు 2,15 లక్షల కేసుల్లో ఆదేశాలు జారీ చేశారని కేవలం 8,074 కేసుల్లోనే సంబంధిత అధికారులకు జరిమాణాలు విధించారన్నారు. వ్యవస్థలను రక్షించుకుంటేనే మనలను రక్షించగలరని, సమాచార కమిషనర్లను ఉత్సవ విగ్రహాల గా మార్చి కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారని, భారతదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలంటే సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లబ్బి, మద్దిలేటి, రంగబాబు, నాగప్ప, శేషమ్మ నారాయణమ్మ, శంకరమ్మ విశ్వదిరాంత రణప్రియ పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తాం

మొదటి పేజీ తరువాయి... కనీస వేతనం రోజుకు రూ.400, పింఛన్ రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇండియా వేదిక ద్వారానే దేశానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ల్యాండ్,శాండ్ మాఫియా కేంద్రమైందన్నారు.

వైసిపిని కడిగిపారేసిన షర్మిల

షర్మిల ప్రసంగిస్తుండగా ఆదోనిలో వైసిపి కార్యకర్త సిద్ధం జెండా ఊపడంతో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. దేనికయ్యా మీరు సిద్ధమంటూ లేశారు. మెగా డిఎస్‌సి అని చెప్పి దగా చేసేందుకా, ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి ఈ ప్రభుత్వం రైతులను మోసం చేసేందుకు సిద్ధమా, రైతులకు మద్దతు ధరలు చేస్తామని చేయకపోవడానికి సిద్ధమా, మళ్లీ బిజెపికి గులాంగిరి చేయడానికి సిద్ధమా, మళ్లీ కోట్ల రూపాయలు ప్రజలపై అప్పు మోపడానికి సిద్ధమా అని నిలదీశారు.

ఆదోని కాంగ్రెస్ అభ్యర్థిగా రమేష్ యాదవ్ ఖరారు

కాంగ్రెస్‌పార్టీ ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థిగా రమేష్ యాదవ్‌ను ఖరారు చేస్తున్నామని వైఎస్.షర్మిల ప్రకటించారు. బిజెపి అధికారంలో ఉండి దేవానికి, ఏపి ఏమి చేసిందని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇండియా వేదిక అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆదోని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రమేష్ యాదవ్, కర్నూలు ఎంపి అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్‌గా పోటీ చేస్తున్నారని హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

కర్నూలు ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ మాట్లాడారు. ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్, డిసిసి అధ్యక్షులు బాబురావు, సిపిఎం నాయకులు కెపి.నారాయణ స్వామి, పి.హనుమంతు, సిపిఐ నాయకులు భూపేష్,రామాంజినేయులు, సిపిఎం మండల కార్యదర్శి లింగన్న, సిపిఐ నాయకులు అజయ్‌బాబు, బసాపురం గోపాల్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నీలకంఠప్ప, దేవి శెట్టి ప్రకాశ్, దిలీప్‌డొక్కా, మారుతీరావు, సాయినాథ్, యాకోబు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు మస్తాన్‌వలి, ఖాసిం వలి వీరేష్ యాదవ్, సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీ నరసయ్య, అబ్దుల్లా, కృష్ణ, రాజు, సిపిఐ నాయకులు రంగన్న, ఆమ్ ఆద్మీ నాయకులు కాసింనాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి : భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం శిరివెళ్ల టౌన్‌లోని బలిజ పేటలో టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి వివరిస్తూ, కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టిడిపి హయాంలో మహిళల సంక్షేమం.. ముస్లింల సంక్షేమానికి చంద్రబాబు ఎంతో కృషి చేశారన్నారు. వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాలను విస్మరించిందన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకులు యామా గుర్రప్ప, ఉల్లి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిక

: రుద్రవరం మండలం టి. లింగందిన్నె గ్రామానికి చెందిన కాశి బోయిన పెద్ద లింగమయ్య, శివలింగం, లింగమయ్య, నాగేంద్ర, సుధాకర్, నారాయణ, ఓబులేసు వీరి అనుచర వర్గం 30 కుటుంబాలు శుక్రవారం భూమా అఖిలప్రియ నివాసంలో ఆమె సమక్షంలో వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి భూమా అఖిలప్రియ పార్టీలోకి ఆహ్వానించారు.

శిరివెళ్లలో మహిళలతో భూమా అఖిలప్రియ

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి : గంగుల

ఆత్మీయ సమావేశంలో గంగుల ప్రభాకర్ రెడ్డికి పూలమాల వేస్తున్న నాయకుడు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉయ్యాలవాడ, సుద్దమల్ల, హరివరంలో వైసిపి నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి జరిగిన మేలు గురించి ఇంటింటికి వెళ్లి వివరించాలని మరల మంచి జరగాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సిఎం కావాలని ప్రజలకు వివరించాలన్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో అభివృద్ధి సంక్షేమం ఎంతో పెద్ద ఎత్తున జరిగిందని మరోకసారి గంగుల నానికి ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సమావేశంలో తాలూకా వైకాపా నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి, విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజూ మందకొడిగా నామినేషన్లు

మొదటి పేజీ తరువాయి... ఎస్‌యుసిఐ అభ్యర్థి నాగన్న నామినేషన్లు దాఖలు చేశారు. కర్నూలు అసెంబ్లీకి బిఎస్‌పి అరుణ్ కుమార్, ఎస్‌యుసిఐ హరీష్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా నజీర్ అహ్మద్ ఇంతియాజ్ బాషా, శ్రీహర్ష, ఎస్‌డిపిఐ షేక్ ఖలీల్ అహ్మద్, పాణ్యం అసెంబ్లీకి టిడిపి అభ్యర్థి గౌరు చరితరెడ్డి, ఇండియా ప్రజా బంధు పార్టీ మలుపు రాజు నామినేషన్లు దాఖలు చేశారు. పత్తికొండ అసెంబ్లీకి సిపిఐ రామచంద్రయ్య, వైసిపి కంగాటి శ్రీదేవి, రామమోహన్ రెడ్డి, టిడిపి కెఇ. శ్యాంబాబు, కోడుమూరుకు వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కాంగ్రెస్ పార్టీ పి మురళీకృష్ణ నామినేషన్లు దాఖలు చేశారు. ఎమ్మిగనూరు అసెంబ్లీకి బిజెపి మురహరి రెడ్డి, మంత్రాలయానికి స్వతంత్ర అభ్యర్థులుగా పరమేష్, గుడిసె పెద్ద రామాంజనేయులు ఆదోని నియోజకవర్గం బిజెపి డాక్టర్ బివి పార్థసారధి, వైసిపి ఆలూరు అసెంబ్లీ అభ్యర్థిగా బుసినే వీరు పక్షి నామినేషన్లు దాఖలు చేశారు.

రెండో రోజు నంద్యాల జిల్లా నుంచి ఆరు నామినేషన్లు వేశారు. అందులో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూఖ్ నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గానికి జై భారత్ నేషనల్ పార్టీ తరుపున సయ్యద్ మహమ్మద్ సికిందర్ బాషా, వైసిపి నుండి శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి బహుజన సమాజ్ పార్టీ తరుపున గద్దల లాజర్, ఇండియా ప్రజా బంధు పార్టీ ఇండియా తరుపున పల్లె నాగరాజు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరుపున వెంకటేశ్వర్లు నామినేషన్లు వేశారు.

ఆత్మకూరు, రుద్రవరం, ఆళ్లగడ్డలో వర్షం

మొదటి పేజీ తరువాయి... పలు ప్రాంతాలలో శుక్రవారం సాయంత్రం తేలికపాటి వర్షం కురిసింది. వర్షానికి గాలి తోడు అవడంతో నరసాపురం, ముత్తలూరు, ఆలమూరు, తిప్పారెడ్డిపల్లి గ్రామాలలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అలాగే ఎల్లావత్తుల, కోటకొండ, శ్రీరంగాపురం బీరవోలు, రుద్రవరం, కొండ మాయపల్లి, వెలగలపల్లి, రెడ్డిపల్లి, తువ్వపల్లి ఆర్ నాగులవరం, తదితర గ్రామాలలో వర్షం కురవడంతో కాస్త ప్రజలకు ఉపశమనం కలిగింది. ప్రస్తుతం భానుడి ప్రతాపంతో ఎండలు మండుతున్నాయి. ఉదయం 8 గంటల నుండే ఎండ తీవ్రత పెరుగుతోంది. మధ్యాహ్నం ఓ వైపు మండుతున్న ఎండలు, వడగాలి ఉండడంతో ఉక్కపోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ తరుణంలో రుద్రవరంతో పాటు పలు ప్రాంతాలలో తేలికపాటి వర్షం పడడంతో భానుడి ప్రభావం కొంతమేర తగ్గి చల్లగాలి వీస్తూ ప్రజలకు ఉపశమనం కలిగినట్లయింది. **ఆళ్లగడ్డ** : ఆళ్లగడ్డ పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాలలో గురువారం సాయంత్రం తేలికపాటి వర్షం కురిసింది. వర్షానికి గాలి తోడు అవడంతో పట్టణంలోని శోభమ్మ కాలనీ వద్ద దర్గా దగ్గర లెవెన్ కెవి లైన్ మీద పెద్ద వేప చెట్టు పడింది. దీంతో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రజలు ఇబ్బందులు పడ్డారు. భానుడి ప్రతాపంతో మండుతున్న ఎండలు, ఉక్కపోతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు తరుణంలో తేలికపాటి వర్షం పడడంతో కొంతమేర ఉపశమనం కలిగింది.

ఆళ్లగడ్డలోని శోభమ్మ కాలనీ వద్ద లెవెన్ 11 కె.వి లైన్ మీద పడ్డ వేపచెట్టు

పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి... మదాసి కురువలు ఎక్కువగా ఉన్నారని పక్క రాష్ట్రం, పక్క జిల్లాలో ఎస్‌టిలుగా ఉన్నా ఇక్కడ బిసి సర్టిఫికెట్ ఇస్తున్నారని అధికారంలోకి రాగానే మదాసి, మదారి కురువలకు, బుడగ జంగాలకు ఎస్‌సి సర్టిఫికెట్ ఇస్తామన్నారు. బోయ వాల్మీకులకు ఎస్‌టిలుగా గుర్తిస్తామని, పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఆమోదం తెలిపేలా కృషి చేస్తామన్నారు. కర్నూలు ఎంపి అభ్యర్థి నాగరాజును, ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు తిక్కారెడ్డి మాట్లాడుతూ 50 యేళ్ల తరువాత బిసి సామాజికి తరగతి వీరశైవలింగాయతి కులానికి చెందిన వీరభద్రగౌడ్‌కు ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇచ్చామని, కర్నూలు ఎంపి అభ్యర్థిగా కురువ కులానికి చెందిన బస్తిపాడు నాగరాజుకు ఇచ్చామన్నారు. వారిద్దరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపి అభ్యర్థి బస్తిపాడు నాగరాజు మాట్లాడుతూ సామాన్యుడనయిన నన్ను 50 యేళ్ల తరువాత కురువలను చట్టసభలో పంపించేందుకు ఎంపి అభ్యర్థిగా సీటు ఇచ్చిన చంద్రబాబు నాయుడుకు, బిసి,ఎస్‌సి, ఎస్టి, మైనార్టీలకు, కురువ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకంతో నాకు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన చంద్రబాబు నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో 25 ఏళ్ల చరిత్రను తిరగరాసి జెండాను ఎగురవేద్దామని అనడంతో కార్యకర్తలు ఎగురవేద్దాం అని నినాదాలతో హోరెత్తించారు. 2014-19లో నియోజకవర్గంలో డ్రైనేజీ, సిసి రోడ్లకు రూ.5 వందల కోట్లు ఖర్చుపెట్టమన్నారు. వేదవతి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చి పనులు ఆపేసిందన్నారు. అధికారంలోకి రాగానే వేదవతి, నగరడోన, రిజర్వాయర్ లతో పాటు జింకల సమస్యలను పరిష్కరించాలని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తారు. కార్యక్రమంలో టిడిపి, జనసేనా, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయంపై ఫిర్యాదులు చేయవచ్చు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఎస్.మణికందన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు కిరణ్ తొట్టుపురం అశోకన్, శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు టికారాం మీనాలు బుధవారం జిల్లాకు వచ్చారన్నారు. ఫిర్యాదులు, సందేహాలు ఉంటే నంద్యాల పార్లమెంట్ 82478 16828, 08514-293910, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ సంబంధించి 82478 07586, 08514-293911, శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాలకు 63006 37529, 08514 - 293912కు ఫోన్ చేసి తెలపాలని పేర్కొన్నారు.

21న 'మోడల్'లో ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - అవుకు : ఏపి మోడల్ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు ఈ నెల 21న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ హేమీమా శుక్రవారం తెలిపారు. ఐదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఆరవ తరగతిలో ప్రవేశాకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని ఈ నెల 21న జరిగే ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

డాక్యుమెంట్ పోయినది

సాదాపురం గ్రామం, మండిగిరి గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నెంబర్ - 219, విస్తీర్ణం పైకి ప్లాట్ నెంబర్ 41,42, 59 మరియు 60 లకు సంబంధించిన డ్యాక్యుమెంట్స్ మిస్‌అయినవి. డాక్యుమెంట్ నెంబర్: 6660/2012 dated : 28-09-2012. అయితే తేదీ 14-02-2024న ఎస్.కె.డి కాలనీలో పోగొట్టుకున్నాను.

దయచేసి ఎవరికైనా దొరికితే మహ్మద్ హాది, సెల్ నెంబర్ : 9632441551కు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అట్టహాసంగా టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ నామినేషన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు నంద్యాల టీడీపీ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం ఎన్ఎండి ఫరూక్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నంద్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్ కుమార్ రెడ్డికి తన నామినేషన్ పత్రాలను ఎన్ఎండి ఫరూక్ అందజేశారు. ఫరూక్‌తో పాటు నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు, కొట్టాల శివుడు, ఎలిశెట్టి హరినాథ్ తదితరులు ఉన్నారు. అనంతరం ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల చరిత్రలో ఇదొక మరువలేని ఘట్టంగా మిగిలిపోతుందని, నంద్యాలలో విజయ దుందుభి మోగించబోతుందని, ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టే సమయం ఆసన్నమైందన్నారు. వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. వైసిపి నాయకులు అవాకులు, చివాకులు పేలితే ప్రజలే ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, నంద్యాల ఎంపీగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న ఎంపిపి, సర్పంచి

టిడిపిలోకి మహానంది ఎంపిపి, సీతారామపురం సర్పంచి

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం సీతారామపురం గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి శుక్రవారం ఎదురుదెబ్బ తగిలింది. కర్నూలు జిల్లా ఆలూరు చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారామపురం గ్రామానికి చెందిన మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, సర్పంచి బుడ్డారెడ్డి తేజస్విని, వైసిపి నాయకులు బుడ్డా రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ,రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ నాగభూపాల్ రెడ్డి, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జునతో పాటు పలువురు టిడిపిలో చేరారు. వీరందరికీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, మహానంది మండల అధ్యక్షుడు ఉల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం నియోజకవర్గంలో రెండో రోజు 2 నామినేషన్లు

ప్రజాశక్తి - ఆత్మకూర్ : శ్రీశైలం నియోజవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి స్థానానికి రెండో రోజు శుక్రవారం 2 నామినేషన్లు వేశారు. జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా సయ్యద్ మహమ్మద్ సికిందర్ బాషా, వైసిపి అభ్యర్థిగా రెండవ సెట్ను సింగారెడ్డి శిల్పా చక్రపాణి రెడ్డిలు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణికి అందజేశారు. ఇప్పటివరకు మొత్తం ఆరు నామినేషన్లను వేసినట్లు అధికారులు తెలిపారు.

13 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - అవుకు

అవుకు పట్టణానికి చెందిన 13 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో మల్ రెడ్డి శుక్రవారం తెలిపారు. వాలంటీర్లు ఇచ్చిన రాజీనామా పత్రాలను ఆమోదించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని కోర్టు ఆవరణంలో మే 11న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్విఎస్ మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణంలో శుక్రవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీ అయ్యే సివిల్, క్రిమినల్ కేసులలో కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం పొందవచ్చని తెలిపారు. మే 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ జనరల్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, కోశాధికారి మురళీమోహన్, సీనియర్ న్యాయవాదులు నీలకంఠేశ్వరం, ఎస్ రమణయ్య, బి. శివ ప్రసాద్ రావు, పత్తి సుబ్బరామిరెడ్డి, బి.వి సుబ్బారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, షాహినా బేగం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐదవ అదనపు జిల్లా జడ్జి

జగన్‌ను ఇంటికి పంపండి : గౌరు చరిత

ప్రజాశక్తి - పాణ్యం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఇంటికి సాగనంపాలని పాణ్యం టిడిపి అభ్యర్థి గౌరు చరిత ప్రజలను కోరారు. శుక్రవారం పాణ్యం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్బరాయుడు స్వామి సన్నిధిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తూరు, అనుపూరు, గగ్గటూరు గ్రామాలలో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా వెనుకబాటుకు గురిచేసి బావి తరాల భవిష్యత్తుకు గండి కొట్టిన వైసిపికి ప్రజలు గుండు కొట్టాలని కోరారు. అలాగే కాటసానిని కూడా ఈ ఎన్నికల్లో ఓడించి పాణ్యం అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ప్రజలకు విన్నవించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు జయ రామి రెడ్డి, మిలటరీ సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నారాయణమ్మ పాల్గొన్నారు.

గౌరు చరితకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

మరమ్మతులు చేసిన దృశ్యం

ప్రజాశక్తి వార్తకు స్పందన
పైపులైన్ లీకేజీకి మరమ్మతులు

ప్రజాశక్తి - అవుకు : అవుకు పట్టణంలోని ఎస్ఆర్‌బిసి కాలనీలో గత రెండు రోజులుగా కుళాయిలకు నీరు రాకపోవడంపై ప్రజాశక్తి దినపత్రికలో 'ఎస్ఆర్బిసి కాలనీలో నీటి ఎద్దడి' శీర్షిక ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అవుకు మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్ కుమార్ శుక్రవారం పైప్‌లైన్ లీకేజ్ అవుతున్న ప్రాంతాన్ని పరిశీలించి మరమ్మతులు చేయించారు. ఎస్ఆర్‌బీసీ కాలనీకి నీటిని వదిలి సమస్యను పరిష్కారం చేశారు. అధికారులు నీటి సమస్యను వెంటనే పరిష్కరించడంతో కాలనీవాసులు ఈవో అశ్విన్ కుమార్‌కు, ప్రజాశక్తికి కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి కుప్పిగంతులే వైసిపిని గెలిపిస్తాయి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలో టిడిపి నాయకుల కుప్పి గంతులే వైసిపిని గెలిపిస్తాయని నంద్యాల వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. నంద్యాలకు ఎన్ఎండి ఫరూక్ ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు నూనెపల్లి, బెస్సి కాంప్లెక్స్, బొగ్గులైన్ ప్రాంతాలలో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మాజీ కౌన్సిలర్ అమృతరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ మే 13న జరగబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నవభారత్ హుస్సేన్, అయ్యప్ప శెట్టి, మనీష్, శివారెడ్డి, చిన్న వ్యాపారస్తుల అధ్యక్షుడు సత్యం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ

వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి

- ఎమ్మెల్యే గంగుల సతీమణి సారిక

ప్రజాశక్తి - రుద్రవరం : వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్ర రెడ్డి సతీమణి సారిక తెలిపారు. మండల పరిధిలోని యల్లావత్తుల గ్రామంలో శుక్రవారం ఆమె వైసిపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ఆ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థి గంగుల బిజేంద్ర రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, కోటకొండ సర్పంచ్ దేగాని వెంకటేష్, వైసిపి నాయకుడు మదర్ సాహెబ్, గ్రామ నాయకులు లక్ష్మీరెడ్డి, నరసింహుడు, కృష్ణమూర్తి, పుల్లయ్యతో పాటు ఎంపిటిసి కాశన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సారిక

దర్గాలో ఎమ్మెల్యే తనయుడు ప్రత్యేక ఫాతేహాలు

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని మౌలాలి స్వామి దర్గాలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని మేధా శ్రీరెడ్డిలు శుక్రవారం ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఈసరి ఎల్లయ్య, మౌలాలి కొండ అబ్బాస్ హుస్సేన్, మూర్తుజా హుస్సేన్, హాజీ హుస్సేన్, సాబ్ జాన్ అలి, మహేది హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక ఫాతేహాలు నిర్వహిస్తున్న కాటసాని ఓబుల్ రెడ్డి దంపతులు

టిడిపితోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి పాలనలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కోవెలకుంట్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జెడ్పి మాజీ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ గఫూర్ ఆధ్వర్యంలో నూర్ అహ్మద్, ఖలీల్ భాషా, ముజాహిద్ మౌలానా, ఖాజా హుస్సేన్‌తో పాటు 60 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి బీసీ జనార్దన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలో ఆహ్వానించారు. పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు మాట్లాడుతూ ముస్లిం వ్యతిరేకత చట్టాలకు పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చింది వైసిపి అన్నారు. ఎమ్మెల్యే కోవెలకుంట్ల ముస్లిం పేదలకు పట్టాలు ఇప్పించలేదని తెలిపారు. అనంతరం బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 22 రోజులు అందరం కష్టపడి టిడిపిని గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు బివి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాల, గుంజలపాడు, పెట్నికోట వైసిపి నాయకులు టిడిపిలో చేరిక : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోవెలకుంట్ల మండల లింగాల గ్రామానికి చెందిన సిరిపి బాల వెంకటరెడ్డి, బెక్కం ప్రతాపరెడ్డి, సిరిపి మహేశ్వర రెడ్డి, సిరిపి రామేశ్వర రెడ్డి, వార్డు మెంబర్ గుంజలపల్లి చిన్న వెంకటసుబ్బారెడ్డితో పాటు 35 కుటుంబాలు, గుంజలపాడు గ్రామానికి చెందిన పొట్టిపాటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు, కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామానికి 25 దళిత కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే భీమునిపాడు సర్పంచ్ పూజారి ప్రదీప్ కుమార్‌తో పాటు పలువురు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. అలాగే వెలగటూరు ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ ఓర్వకంటి భాస్కర్, , మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ ఓర్వకంటి ప్రసాద్, కీలక వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. **సంజామల :** మే 13న జరిగే ఎన్నికలలో టిడిపికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి శబరిలు ప్రజలను కోరారు. సంజామలలో చేపట్టిన ప్రచారంలో బిసి జనార్దన్ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరారు. నాయకులు పెండేకంటి కిరణ్ కుమార్, మద్దిలేటి, మల్కి హుస్సేన్, ఈసు హుస్సేన్, కోడూరు పెద్ద పుల్లయ్య, కానాల కేశవరెడ్డి, కమలాపురి సర్పంచ్ విజయలక్ష్మి, పేరు సోమల శంకర్ రెడ్డి, రామిరెడ్డి పల్లె తులసిరెడ్డి, పేరు సోమల శీలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే సంజామలలో తిరుమల సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలోకి పొంతాల రామకృష్ణ, మక్బూల్ హుస్సేన్, కృష్ణయ్య, నాగయ్య నాతోపాటు 50 కుటుంబాలు చేరాయి.

బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న ముస్లిం మైనార్టీలు

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ భడాదియ

మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ భడాదియ

ప్రజాశక్తి - ఆదోని

ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ బృందాలు వారికి కేటాయించిన ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ భడాదియ (ఐఆర్ఎస్) పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదోని సబ్ కలెక్టర్/ ఆదోని ఎన్నికల అధికారి శివ నారాయణ్ శర్మతో కలిసి వ్యయ పరిశీలకుల బృందం, వీడియో సర్వే లెన్స్ బృందం, వీడియో వీవింగ్ బృందం, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ బృందాలకు,సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ బృందాల విధులు, బాధ్యతలు, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతరం తనిఖీ నిర్వహణ, ఈఎస్ఎమ్ఎస్ అప్లికేషన్, సి-విజిల్ యాప్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి అప్రమ త్తంగా ఉండాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వాటిపై దృష్టి కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సి-విజిల్ ద్వారా ఫిర్యాదులు అందిన 15 నిమిషాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అక్కడికి చేరుకోవాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాల్లో వీడియో కవరేజి చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ భడాదియ సూచించారు.

ఎస్ఎస్‌టి చెక్ పోస్టును తనిఖీ

ప్రజాశక్తి - మంత్రాలయం : మండల పరిధిలోని చిలుకలడోన గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్ పోస్టును అభ్యర్థుల ఖర్చుల పరిశీలకులు రాకేష్ బడాదియా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం చేరుకున్న ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ మురళి సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీ ధర్ మూర్తి ఎఇఒ గౌస్ పీరా ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎన్నికల్లో అభ్యర్థులు చేయు వ్యయాలపై చర్చించారు.

ఎస్ఎస్‌టి చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

ప్రచారం నిర్వహించిన ఎంపి అభ్యర్థి నాగరాజు

టిడిపి విజయానికి సహకరించండి

- ఎంపి అభ్యర్థి నాగరాజు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి ఎంపీ అభ్యర్థిగా ఉన్న తన విజయానికి సహకరించాలని నాగరాజు కోరారు. శుక్రవారం ఆదోని నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహించి ముఖ్య నాయకులు, పెద్దలను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భం గా నాగరాజు మాట్లాడారు. పత్తి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి ఆర్థిక భద్రత ఉండేలా సమస్యను లేవనె త్తుతానన్నారు. తమకు కూలీ గిట్టడం లేదని, పని భద్రత లేదని ఎంపీ అభ్యర్థికి దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీ అభ్యర్థిగా ఉన్న తనను, ఆదోని ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథికి సైకిల్, కమలం గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త యువ నేత బత్తిని కుబేర్నాథ్, రాష్ట్ర టీడీపీ బీసీ కురువ సాధికారిత కమిటీ సభ్యులు, కురువ సంఘం మండలాధ్యక్షులు ఆదోని చాగి మల్లికార్జునరెడ్డి, కురువ సంఘం జిల్లా అధ్యక్షులు మన్నె దేవేంద్రప్ప, తెలుగు యువత నాయకులు లాలి కుమార్, ఐటిడిపి సభ్యులు, ప్రకాష్, శేఖర్, నాగమధులను కలిసి వారిలో ఉన్నారు.

ఆలూరులో మొదటి నామినేషన్ వైసిపిదే

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరు నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థిగా మొదటి నామినేషన్ వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి బి. విరుపాక్షి నామినేషన్ దాఖలు చేసారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రం ఆలూరు తహసీల్దార్ కార్యాలయంలో వైసిపి అసెంబ్లీ అభ్యర్థిగా బి.విరుపాక్షి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాము నాయకేకు అందజేశారు. శశికళ, ఆలూరు జెడ్పిటిసి ఎరుర శేఖర్,న్యాయవాది లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం అసెంబ్లీ ఎమ్మెల్యే ఎన్నికలకు స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ మురళి, ఎన్నికల సహాయక రిటర్నింగ్ అధికారి శ్రీధర్ మూర్తిలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం చేరుకున్న బిసి వర్గాలకు చెందిన వారు నామినేషన్లు వేశారని తెలిపారు. కోసిగి మండల పరిధిలోని కోల్మన్ పేటకు చెందిన గుడిసె శివయ్య కుమారుడు గుడిసె రామాంజనేయులు, పెద్దకడ బూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామానికి చెందిన చక్కెర అంజిన య్య కుమారుడు చక్కెర పరమేష్‌ల నుంచి స్వీకరించినట్లు పేర్కొన్నారు.

ఖాదర్ లింగ స్వామి సన్నిధిలో వై బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

మత సామరస్యానికి ప్రతీకగా వెలిసిన శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామిని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం దర్గాను సందర్శించి పూజలు నిర్వహించారు. దర్గా ధర్మకర్త పెద్ద మున్న పాష, చిన్న మున్న పాషా దర్గాలో ప్రత్యేక దువా చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రహ్లాద చారి, సర్పంచ్ పాల దినకర, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, అవతారం, తిక్కయ్య, వెంకోబా, అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనలు చేస్తున్న బాలనాగిరెడ్డి

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయనాగేశ్వర్ రెడ్డి

ముఖాముఖి నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థి బివి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రభుత్వ సాధ్యమని టిడిపి అభ్యర్థి డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మన ఊరు- మన బివి కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూర్ పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళతో ముఖముఖి కార్యక్రమం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడప గడప తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టిడిపి గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

కోసిగి మండలంలో.. టిడిపి సీనియర్ నాయకులు కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోసిగి మండలం చింతకుంట, ఐరనగల్ గ్రామాలలో మండల కన్వీనర్ జ్ఞానేష్, ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రారెడ్డికి మొదటి ఓటు, ఎంపి అభ్యర్థి బస్తిపాడు నాగరాజుకు రెండవ ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. చింతకుంట నాయకులు తాయన్న, చిన్న మరయ్య ,అంపయ్య, మాన్వి రామయ్య, నారాయణ, కోసిగి నాయకులు తోవి రామక్రిష్ణ, ఆరివిలి వీరేష్, హనుమంతు, సాతనూరు రామిరెడ్డి, సాతనూరు కోసిగయ్యా,గాలేం వీరేష్, స్వాట్లయ్య, గాంధీనగర్ శీను, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

కోసిగి : ప్రచారం నిర్వహిస్తున్న తెదేపా నాయకులు

సంక్షేమం కోసం జగన్ మరోసారి సీఎం కావాలి

ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సంక్షేమ పాలన రాష్ట్ర అభివృద్ధి కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరొకసారి అవకాశం కావాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో 15వ గాంధీ సర్కిల్ నుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్ర గౌడ్, 15వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ ఇషాక్ పార్టీ శ్రేణులతో కలిసి బుట్టా రేణుక గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి పేదల కోసం సిఎం జగన్ కృషి చేశారని, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తరకు, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యకు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించాలని అభ్యర్థిం చారు. ఈ ప్రచారంలో వార్డ్ నాయకులు కౌన్సిలర్ ఇషాక్ కొండాపూరి రహం తుల్లా, ఖిబుల్లా హుస్సేన్,యస్ యా, మున్నాజీ యమ్ బాష, ఇలియాకత్, ఆర్ ఎస్ బాష, ఇషాక్ ఫాలోవర్స్ రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ బుట్టా శారద, జిల్లా వక్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్,మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ అబ్రార్, గట్టు ఖజా,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బిఎన్ నాగరాజ్, యు.కే. రమేష్ డిష్ రఫీ,ఇంద్రసేనారెడ్డి, ఖజా, వార్డు కౌన్సిలర్లు వాహిదు, డిష్ కేశవరెడ్డి,రాజారత్నం,సుధాకర్, వార్డ్ ఇన్చార్జిలు ప్రతాప్ రెడ్డి, వినయ్, షాబుద్దీన్, నాయకులు షేక్ చాంద్ బాషా, గౌస్, యూసుఫ్,వడ్డే రంగన్న, మెకానిక్ సాదిక్,బాషీద్, మన్సూర్,రజాక్, బుట్టా యూత్ నాయకులు ఫయాజ్,ఉబేద్, నాసిర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసిపిలోకి చేరిక

ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ సమక్షంలో గుడికల్ టిడిపి నాయకులు సుశీలయ్య తోపాటు బోయ నల్లన్న, నడవలయ్య,గోపాల్, రాముడు, గోవిందు,నీలకంఠ, ఆంజనేయులు,ఆనంద్, గుంటేప్ప, ఈరన్న, వీరన్న, స్వామి, రఘు, బాబు, సుమన్,ఖజా,భాస్కర్, రామకృష్ణ, సుమారు 100 మంది పార్టీలో చేరారు.

వైసిపిలోకి అంపయ్య,చిన్న హనుమంతు మరో 100 మంది

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుట్టా రేణుక,బుట్టా శివ నీలకంఠ గార్ల సమక్షంలో గంజిహళ్లి అంపయ్యతో పాటు చిన్న హనుమంతు, అరవ బొడ్డన్న, చిరంజీవి, తిమ్మప్ప, దేవేంద్ర,ఉరుకుందు,నాగేష్, వీరాంజనేయులు, పెద్ద తిమ్మప్ప, అరవ రాజు, బాబు, ముని, రంగస్వామి, మరియు సుమారు 100 మంది పార్టీలో చేరారు.

వైసిపిలోకి చేరినవ వారితో బుట్టా రేణుక

బండలాగుడు పోటీల్లో

విజేతగా గాజుల పేట వృషభాలు

ప్రజాశక్తి - చిప్పగిరి

శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సర్పంచ్ ప్రేమ్ కుమార్, వైసిపి కో కన్వీనర్ సత్తిరెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నేమకల్లు గ్రామంలో జరిగిన బండలాగుడు పోటీలలో మొదటి విజేతగా కడప జిల్లా వేంపల్లి మండలం గాజులపేట గ్రామానికి చెందిన పసుపులేటి రమణయ్య వృషభాలు మొదటి విజేతగా నిలిచాయి. ఈ మేరకు వృషభాల యజమాన్యంకు వైసిపి యువ నాయకులు బూసినే చంద్రశేఖర్ రూ.30 వేలు అందజేశారు. 2వ బహుమతి గెలుపొందిన జొన్నగిరి రామాంజనేయులు వృషభాలు నిలవగా ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య రూ 25 వేలు అందించారు. 3వ బహుమతి గెలుపొందిన వేముల మండలం పేర్నిపాడు గ్రామానికి చెందిన రామాంజనేయులు వృషభాలకు కుందన గుర్తి దివాకర్ రెడ్డి రూ. 22,216 అందజేశారు. 4వ బహుమతి గెలుపొందిన చెట్నేపల్లి గ్రామానికి చెందిన వజియా కౌషిర్ వృషభాలకు మేకల లక్ష్మణస్వామి రూ. 15,116 అందించారు. 5వ బహుమతి గెలుపొందిన వెంగన్న పల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున వృషభలకు సంఘాల గిరి రూ.10,116 అందించారు. 6వ బహుమతి పులి కొండ గ్రామం చెందిన మాధవ రాజు నాయుడు వృషభలు, 7 బహుమతి వెంగన్న పల్లి గ్రామానికి చెందిన నారాయణ స్వామి వృషభలు, 8 బహుమతి గడేకల్లు గ్రామానికి చెందిన పుట్ట వేణుగోపాల్ యాదవ్ వృషభాలకు నేమకల్లు గ్రామానికి చెందినవారు పోలికి లింగన్న, మోహన్ రెడ్డి అండ్ సన్స్, తోప్పి వినోద్ అండ్ బ్రదర్స్ బహుమతులను అందించారు. వచ్చిన వారందరికీ కూడా అన్నదానం ఏర్పాటుచేసిన అర్‌టి హాస్పిటల్ అధినేత కిరణ్ కుమార్ రెడ్డి, చిప్పగిరి మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డిలకు వచ్చిన వారందరూ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పోటీలు విజయవంతం కావటానికి సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

మొదటి బహుమతి గెలుచుకున్న గాజులపేట వృషభల యజమానికి రూ 30 వేలు అందజేస్తున్న నిర్వాహకులు

ప్యాపిలిలో మంత్రి బుగ్గన భారీ రోడ్ షో

- మంత్రి సమక్షంలో వైసిపిలోకి చేరికలు

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి పట్టణంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నాయకత్వంలో శుక్రవారం భారీ రోడ్ షో నిర్వహించారు. మంత్రికి వైసిపి నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి గడపగడపకు తిరుగుతూ చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలను పంపిణీ చేసి ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించాలని కోరారు. అనంతరం ప్యాపిలి, కలచట్ల, ఎస్.రంగాపురం, నల్లబల్లి గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. వారికి మంత్రి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పిటిసి బోరెడ్డి శ్రీరామి రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ పుల్లారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, మాజీ జడ్పిటిసి దిలీప్ చక్రవర్తి , సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, అడ్వకేట్ నాగభూషణం రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, నాయకులు రామచంద్రారెడ్డి, రాజా మురళీకృష్ణ, చిన్న సుంకయ్య శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రజనీ రెడ్డి, గండికోట చిన్న రామాంజనేయులు, కొండయ్య, ప్రభాకర్ రెడ్డి, నిజాముద్దీన్, శ్రీనివాసులు, అంజి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

భారీ రోడ్ షోలో మంత్రి బుగ్గన

రాజీనామా పత్రాలను అందజేస్తున్న వాలంటీర్లు

12 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలం పరిధిలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన 12 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను వాలంటీర్లు బేతంచెర్ల మండల పరిషత్తు కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో రవి ప్రసాద్‌కు అందజేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాలలోని కెసి కెనాల్ సమీపాన ఉన్న భీమలింగం గుడిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ స్తంభ ఆవిష్కరణ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, జడ్పిటిసి పుల్యాల దివ్య దంపతులు వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న పుల్యాల నాగిరెడ్డి, పుల్యాల దివ్య

ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలి

ప్రజాశక్తి - గడివేముల

ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పాణ్యం అసెంబ్లీ అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు నరసింహ నాయక్, కే భాస్కర్ రెడ్డి, పి.పకీర్ సాహెబ్, టి.ఓబులేసులు ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని గని, ఎల్కె తండా గ్రామాలలో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రైతులను, కూలీలను, గిరిజనులను, దళితులను, నిరుద్యోగులను మోసగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు, మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి చూస్తుందని అన్నారు. గిరిజన చట్టాలను కాలరాస్తుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమిని, వైసిపిని ఓడించాలని, ప్రజల తరపున పోరాడే కమ్యూనిస్టు పార్టీలకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రవీంద్రనాథ్, చాంద్ బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడికి సతీవియోగం

- నివాళ్లులర్పించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని సంతజూటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పలుచాని మహేశ్వర్ రెడ్డి భార్య లక్ష్మీదేవి (47) శుక్రవారం మృతి చెందారు. ఆమె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ కోలుకోలేక మృతి చెందారు. విషయం తెలిసిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామానికి చేరుకుని పలుచాని లక్ష్మీదేవి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే టిడిపి తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు బి మల్లేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, నాయకులు ఉమ్మడి నాగేంద్రారెడ్డి, ఉమ్మడి నాగ కృష్ణారెడ్డి, సర్పంచ్ ఎలగల రామచంద్రుడు, పెద్దదేవుల కృష్ణారెడ్డి, డిష్ రామలింగం, కార్యకర్తలు నివాళులర్పించారు.

ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి

- సిపిఎం, వ్యకాసం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యాకాసం కార్యదర్శి దేవిడ్

ఉపాధి కూలీలకు పని చేసే చోట మంచినీరు, టెంటు సౌకర్యం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దేవిడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పార్నపల్లె గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. కూలీలకు పని ప్రదేశంలో భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేసవి ఉష్ణోగ్రత 44 డిగ్రీల వరకు బండి ఆత్మకూరు మండలంలో చేరుకుంటుందని, పని చేసే కూలీలకు మజ్జిగ, మంచినీరు, టెంట్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు, మేటీలు పాల్గొన్నారు.

వైసిపిని గెలిపిస్తేనే నిరంతరం సంక్షేమ పథకాలు : ధార సుధీర్

ప్రజాశక్తి కొత్తపల్లి

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే మళ్లీ వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి ధార సుధీర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శివపురం, చెంచుగూడెంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలువురు మహిళలు రోడ్లు, గృహాలు, ఇంటి స్థలాలు, తాగునీరు తదితర సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే సమస్యలతో పాటు రైతుల భూములకు సాగునీరు అందిస్తామన్నారు. శివపురంలో మహిళలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారం చేపట్టిన వెంటనే పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, మాజీ చైర్మన్ రామసుబ్బారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, ఎంపీటీసీ శివన్న, సర్పంచులు విజయ్ కుమార్, మారెన్న, బాల ఎల్లయ్య, కొలను భారతి చైర్మన్ వెంకట నాయుడు, వైసిపి నాయకులు మాబాషా, శీను, ముని రాజ్, రాజేష్, శ్రీనివాసులు యాదవ్, నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పరశు రాముడు పాల్గొన్నారు.

ప్రచారంలో దివ్యాంగుల సమస్యను వింటున్న ధార సుధీర్

టిడిపితోనే అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని ఎబిఎం పాలెంలో 22వ వార్డు ఇన్‌చార్జి సిరిగిరి కళాకర్ ఆధ్వర్యంలో ఆయన నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డితో కలిసి ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాండ్ర పురుషోత్తం రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మకాయల రాజు, నిమ్మకాయల మోహన్, బుల్లెద్దుల రాజన్న, ప్రసాద్, మోషే, ప్రవీణ్, సూరి, కేజీఎన్ ఖాదర్, ధర్మ సురేష్, లాయర్ భాస్కర్, సత్యానందం, జయన్న, మల్లికార్జున రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, భరత్ రెడ్డి, కిరణ్, డిష్ ముత్తు, రసూల్, మూర్తి జావలి, షకీల్ అహ్మద్, పుష్పరాజు, మధు, నాగరాజు, ఉపేంద్ర, రగడ, శేఖర్, సామేలు, ప్రమోద్, మధు శేఖర్, ఆటో నాగేంద్ర, వంశీ, రసూల్, అడివప్ప, పెద్దరాజు, అడ్డాకుల నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు. **మిడుతూరు :** మిడుతూరు మండలంలోని పీర్ సాహెబ్ పేట గ్రామంలో శుక్రవారం నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి శివానందరెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి జయ సూర్య, ఎంపీ అభ్యర్థి శబరికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాతా విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, సోమ సుందర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, జయరాముడు, భద్రారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రవి కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు : మాండ్ర శివానందరెడ్డి, గిత్త జయసూర్యలను ఘజమాలతో సన్మానిస్తున్న నేతలు

టిడిపిని గెలిపించాలని బైరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి - పాములపాడు : నంద్యాల జిల్లా టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని వేంపెంట, బానకచెర్ల, ఇస్కాల, లింగాల గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనలో ప్రజలు ఎంతో విసుగు చెందారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఎంతో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వైసీపీపై తీవ్ర అసంతృప్తి ప్రజల్లో ఉందని, రానున్నది చంద్రబాబే అని ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రజలందరూ టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, కురువ రమేష్, మల్లికార్జున యాదవ్, మధుసూదన్, జనసేన రాము తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

21న షర్మిల బహిరంగ సభ

- విజయవంతం చేయండి: తోగూరు ఆర్థర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలో ఈనెల 21 ఆదివారం జరగబోవు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ కోరారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ భారీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్, నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ మనపాటి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న గౌడ్, జిల్లా సెక్రెటరీ రవి, పగిడ్యాల మండలం అధ్యక్షులు లక్ష్మన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు, సిఐటియు గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ షరీఫ్, పగిడ్యాల మండల అధ్యక్షులు మధు, మిడుతూర్ మండల అధ్యక్షులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీ నరసింహా యాదవ్

రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి : తోగూరు ఆర్థర్

- కాంగ్రెస్ యూత్ టౌన్ ప్రెసిడెంట్‌గా షేక్ సద్దాం

యువకులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో తోగూరు ఆర్థర్ సమక్షంలో షేక్ సద్దాం ఆధ్వర్యంలో హాజీ నగర్, మారుతి నగర్‌కు చెందిన యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి తోగూరు ఆర్థర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షేక్ సద్దాంను కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు టౌన్ యూత్ ప్రెసిడెంట్‌గా ప్రకటించారు. కార్యక్రమంలో ఎపి విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధుయాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ మనపాటి శ్రీనివాస్ గౌడ్, వెంకట్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ సద్దాం,షేక్ నూర్ బాషా, షేక్ సబివుల్లా, షేక్ మౌలాలి, అభినంద్, కిషోర్, రవి, మునాఫ్, రియాజ్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన యువతతో తోగూరు ఆర్థర్

గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థికి ఒకరి ప్రతిపాదన చాలు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ మురళి

ప్రజాశక్తి - మంత్రాలయం

గుర్తింపు పార్టీ నుండి ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థికి ప్రతిపాదన చేసే వ్యక్తి ఒకరు ఉంటే చాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ మురళి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జరుగనున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోటీ చేయు అభ్యర్థుల నుంచి ఈనెల 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రి య మొదలైందని ఇప్పటి వరకూ ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదని తెలిపారు. 25వ తేదీ వరకు గడువు ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని మిగిలిన మద్దతు దారులను వంద మీటర్ల దూరంలోనే నిలువరించడం జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థికి ఒకరి ప్రతిపాదన సరిపోతుందని గుర్తింపు పొందిన జనసేన

మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి

పార్టీకి గానీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయు వారికి 10 మంది ప్రతిపాదనలు చేయాలని సూచించారు. నామినేషన్ల ఫారంతో పాటు ఆస్తి, అప్పులు, తెలిపే అఫిడవిట్‌ను న్యాయవాది వద్ద నోటరీ చేయించి అందజేయాలని పేర్కొన్నారు. 27, 28 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత అభ్యర్థులు ఎవరు బరిలో ఉంటారని విషయం తెలుస్తుందన్నారు. మే 12వ తేదీన స్థానిక పరిమళ విద్యానికేతన్ పాఠశాలలో భద్ర పరచిన ఓటింగ్ సామాగ్రిని పోలింగ్ అధికారులకు అప్పగించి పోలింగ్ కేంద్రాలకు చేర్చడం జరుగుతుందన్నారు. మే 13న తేదీన ఎన్నికలు ఉంటాయని, నియోజకవర్గంలో 85 ఏళ్ల పైబడిన వద్ధులను సుమారు వందకు పైగా గుర్తించామని వారికి ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది మే 6,7,8 తేదీన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఓటింగ్ సరళి పూర్తి కాగానే అటు నుంచి అటే కర్నూలు పట్టణం లోని రాయలసీమ యూనివర్సిటీకికి తరలించి భద్ర పరచడం జరుగుతుందని, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని ఆ రోజుతో అభ్యర్థుల గెలుపు ఓటములు తెలుస్తాయని అన్నారు.

సులేకేరిలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - కౌతాళం

మండల పరిధిలోని సులేకేరి గ్రామంలో శుక్రవారం నాడు టిడిపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఎన్నో సంవత్సరాల నుండి బీసీలకు మంత్రాలయం టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రాలయం టిడిపి ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డిను ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి అధికా రంలో వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కురువ ఈరన్న, సిద్ధ, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్నఉల్లిగయ్య

పార్థసారథి నోరు అదుపులో పెట్టుకో

- జిల్లా వైసిపి కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి ఎన్నికల ప్రచారంలో నోరు అదుపులో పెట్టుకుని ప్రచారం చేసుకోవాలని లేని పక్షములో ఎన్నికల అనంతరం ప్రజలే తరిమి కొడతారని వైసిపి కర్నూలు జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవితంలో బహు భార్యలు,ఎన్నికల్లో కూడా బహుపార్టీల అభ్యర్థిగా పోటీ చేస్తున్న పార్థసారథి నోరు అదుపులో పెట్టుకుని ప్రచారం చేసుకుంటే కనీసం ఆయన వెంట ఉన్న నాయకులు అయిన ఓటు వేస్తారేమో గాని నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తన సమస్యలు గా భావించి పరిష్కరించే మా

మాట్లాడుతున్న జిల్లా వైసిపి కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ

నాయకుడు సాయిప్రసాద్ రెడ్డిని నోటికొచ్చినట్టు విమర్శలు చేస్తే ప్రజలు ఓట్లు వేయరన్నారు. సాయిప్రసాద్ రెడ్డి లాగా గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని మధుసూదనశర్మ సూచించారు. ఇటువంటి రాజకీయాలు చేయడం మీకు కొత్తగా అనిపిస్తే మా యువనేత జయమనోజ్ రెడ్డి వెంట నాలుగు రోజులు ప్రచారంలో పాల్గొంటే,ప్రజలు అంటే ఏమిటి, ప్రజలను, నాయకులను, కార్యకర్తలను ఎలా గౌరవించాలి అనే విషయాలు మీకు అవగాహన అయిన వస్తుందన్నారు.

ఉపాధి హామీ కూలీలకు కొలతల రేట్లు పెంచాలి : వ్యకాసం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం రూ.300 వేతనం పెంచినట్లు ప్రకటన చేసిందని, కానీ ఇక్కడ కూలీలకు మాత్రం కొలతల ప్రకారం వేతనం అందుతుందని, ఆ కొలతల రేట్లు ప్రభుత్వం పెంచకుండా కేవలం వేతనం మాత్రమే పెంచితే సరిపోదని, ఎపి వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు కే.లింగన్న విమర్శించారు. శుక్రవారం మండలం పరిధిలో కొత్తూరు గ్రామంలో కూలీలతో వారు మాట్లాడారు. కొలతల రెట్లు ప్రధానంగా ప్రతి సంవత్సరం పెంచాలని, కానీ అలా పెంచకుండా గత ఐదు సంవత్సరాలు క్రితం ఉన్న కొలతల రేట్లు ఉన్నాయని, రూ.300 వేతనం పెంచిన ఆ వేతనం కూలీలకు వచ్చే అవకాశం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పెంచడంతోపాటు కొలతల రేట్లు పెంచాలని అలాగైతేనే కూలీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఉపాధి పనుల కల్పనలో కూడా కేవలం దగొట్ పనులు మాత్రమే చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం సరికాదని, పూడికతీత, ఫీడర్ ఛానల్ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యకాసం రంగనాథ్,నాయకులు గోపాల్, బజ్జప్ప, నాగిరెడ్డి,నరసింహులు, హనుమంతు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

సంక్షేమ పథకాలు చూసి పట్టం కట్టండి : వైసిపి

ప్రజాశక్తి -పెద్దకడబూరు: వైసీపీ రాష్ట్ర యువజన నాయకులు వై ప్రదీప్ రెడ్డి కల్లుకుంట గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై బాలనాగిరెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురాం,నరవ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఇస్మాయిల్, సత్యనారాయణ, ముక్కరన్న, అర్లప్ప, విజయ్ కుమార్, నరసింగప్ప, అల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రదీప్ రెడ్డి నాయకులు

రాబోయేది జగనన్న ప్రభుత్వం

- జయమ్మ గిరిజమ్మ

ప్రజాశక్తి - కౌతాళం : ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి సతీమణి జయమ్మ, టీటీడీ పాలకమండలి సభ్యులు సీతారాం రెడ్డి సతీమణి గిరిజమ్మ, ప్రియాంక రెడ్డి, అనుషా రెడ్డి, వీణ, కుమారిలు కాత్రికి, రౌడూరు, కుంటనహల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా బాల నాగిరెడ్డిను గెలిపించాలని కోరారు. వైసీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ఎంపీపీ అమ్రేష్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, సుధాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, సోమిరెడ్డి, పాండురంగ రెడ్డి, నాగభూషణం, శివరాం, బసన్న గౌడ్, పాల్ దినకరన్, అవతారం, దాట్ల సుబ్బరాజు, వడ్డే రాముడు, అనిల్, మరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న జయమ్మ గిరిజమ్మ

ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, మాధవరం రామకృష్ణ రెడ్డి

3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన

బాలనాగిరెడ్డి చేసిందేమీ లేదు : టిడిపి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి కమ్మలదిన్నె గ్రామానికి చేసింది ఏమిలేదని టిడిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి, మాధవరం రామకృష్ణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని కమ్మలదిన్నె గ్రామంలో టిడిపి అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి గెలుపుకై ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపికే పట్టంకట్టాలని ప్రజలను అభ్యర్థించారు. టిడిపి మండల కన్వీనర్ బసల దొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు,వీరేష్ గౌడ్, బద్రి,నరసన్న, బీంరాయుడు, శ్రీనివాసులు, తాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో రాఘవేంద్రుని నిజ బృందావన దర్శనం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని నిజ బృందావన దర్శన భాగ్యం భక్తులకు కల్పించారు. శుక్రవారం ఏకాదశి తిథి సందర్భంగా స్వామి వారి బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చనతో తులసి మాలతో కాషాయ వస్త్రాలతో అలంకరిచారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. ఏకాదశిని పురస్కరించుకుని స్వామి వారికి నైవేద్య సమర్పణ లేకపోవడంతో భక్తులకు అన్నదానం పరిమళ ప్రసాదం విక్రయం లేక పోవడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం.

శ్రీ మఠంలో భక్తుల బ్యాగ్ చోరికి యత్నం - పట్టుబడ్డ దొంగ

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి భక్తుల బ్యాగ్ ను చోరీకి ప్రయత్నించి దొంగ పట్టుబడినట్లు ఎస్ఐ గోపినాథ్ తెలిపారు. శుక్రవారం కర్నాటక రాష్ట్రంలోని బళ్లారి తాలూకా సోమసముద్ర గ్రామానికి చెందిన బారిక చంద్ర కుమారుడు బారిక సూరి (22)భక్తుల నుండి బ్యాగ్‌ను అపహరించేందుకు ప్రయత్నం చేస్తున్నాడన్న అనుమానంతో సెక్యూరిటీ సూపర్ వైజర్ సిబ్బందితో కలిసి సూరిని పట్టుకుని శ్రీ మఠం మేనేజర్ యస్కే శ్రీనివాసరావు వద్దకు తీసుకెళ్లి విచారించగా సరైన సమాధానం రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

నిందితున్ని పట్టుకున్న పోలీసులు

విరాళం అందజేస్తున్న బి.రాధాకృష్ణ

సిపిఎంకు ఆటో యూనియన్ రూ.10వేల విరాళం

ప్రజాశక్తి- కర్నూల్ కలెక్టరేట్

పాణ్యం సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ విజయాన్ని కాంక్షిస్తూ రూ.10,000 విరాళం సిఐటియు ఆటో యూనియన్ న్యూ సిటీ నగర ప్రధాన కార్యదర్శి బి.రాధాకష్ణ శుక్రవారం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్‌కు అందజేశారు. సిపిఎం అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి వినియోగించాలని రాధాకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ న్యూ సిటీ ఉపాధ్యక్షులు ఎస్. మాలిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలకుడు తనిఖీ

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

సాధారణ ఎన్నికల-2024 నేపథ్యంలో సిప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి సెంటర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించి సంబంధిత అధికారులను పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం కలక్టరేట్ లోని సిపిఒ కార్యాలయంలో ఏర్పాటు ఎంసిఎంసి సెంటర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులు పరిశీలించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య ప్రణాళికా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ , మానిటరింగ్ కమిటీని (ఎంసిఎంసి) కర్నూలు పార్లమెంటు ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆర్ఆర్ఎన్.శుక్లా (ఐఆర్ఎస్), ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ భడాదియ (ఐఆర్ఎస్) పరిశీలించి ఎంసిఎంసి పని తీరు, ఎక్స్‌పెండీచర్ బుక్ చేసే విధానం గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎంసిఎంసి పనితీరుపై పరిశీలకులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌పెండీచర్ నోడల్ ఆఫీసర్ రమేష్ బాబు, డిసిఒ రామాంజనేయులు, మీడియా నోడల్ ఆఫీసర్ వెంకట లక్ష్మమ్మ, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ, లైజన్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం నగర పాలక కమిషనర్ ఎ.భార్గవ్ తేజను అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లాకళ్యాణి కర్నూలుకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

ఇంటింటి ప్రచారంలో ప్రయివేటు టీచర్లు

మితిమీరిన ప్రయివేటు పాఠశాలలు

ప్రజాశక్తి- గూడూరు

గూడూరు మున్సిపల్ కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ముందస్తుగా మా పాఠశాలలో చేరాలని గ్రామాల్లో కాన్వాస్ చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలను కోరుతున్నారు. ప్రైవేట్ స్కూల్లో చదివించలేక కొంతమంది తల్లిదండ్రులు గత సంవత్సరం నుండి గవర్నమెంట్ పాఠశాలలో తల్లిదండ్రులు చేర్పించారు. దీనిని జీర్ణించుకోలేని ఆయా గ్రామాల్లో ప్రయివేట్ యజమాన్యం ప్రైవేట్ స్కూళ్ల వారు రోడ్డుకు తన వాహనాలను అడ్డంగా నిలబెట్టి కాన్వాస్ చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు జిల్లా అధికారులు కళ్ళు తెరుచుకొని ఇలాంటివి ఆపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

మిర్చి రైతు కుదేలు

-తగ్గిన దిగుబడి , సగానికి పైగా పడిపోయిన ధర -ఎకరాకు రూ.లక్ష నష్టం
- అప్పుల ఊబిలో రైతన్నలు - కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణం

ప్రజాశక్తి - బనగానపల్లె : ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం మిరపకు గిట్టుబాటు ధర ఉండడం, ఎకరానికి 30 క్వింటాల వరకు దిగుబడి రావడంతో ఈ ఏడాది వేల ఎకరాలలో రైతులు మిరప పంటను సాగు చేశారు. తీవ్ర వర్షాబావ పరిస్థితుల వల్ల మిరప దిగుబడి తగ్గింది. మరోపక్క గిట్టుబాటు ధర పతనం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణం. ఎకరానికి రూ. 50 వేలు మునుగుత్త చెల్లించి సాగు చేస్తే దిగుబడి లేక, గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారు.

బనగానపల్లె మండలం టంగుటూరు, కైపా, ఇల్లూరు కొత్తపేట, గులాం నబిపేట, నందవరం, నందివర్గం, తిమ్మాపురం, బీరవోలు, జిల్లెల్ల, రామతీర్థం, పాతపాడు, జోలాపురం తదితర గ్రామాలలో ఎస్ఆర్‌బిసి కాల్వ కింద, బోరుబావుల కింద 4324 ఎకరాలలో మిరపను సాగు చేశారు. గత సంవత్సరం క్వింటా రూ. 30 వేల నుండి రూ.35 వేల ధర పలకడం, ఎకరానికి 30 నుండి 35 క్వింటాల దిగుబడి రావడంతో రైతులు ఈ సారిఅధిక విస్తీర్ణంలో మిరప సాగు చేశారు. కౌలు రైతులు ఎకరానికి రూ.50 వేలు మునుగుత్త చెల్లించారు. ఎకరానికి రూ. 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టి మిరప పంటను సాగు చేశారు. తీవ్ర వర్షాభావం, తెగుళ్లతో దిగుబడి సగానికి పైగా పడిపోయింది. ఎకరాకు 10 నుండి 15 క్వింటాల దిగుబడి మాత్రమే వచ్చింది. రైతులు మిర్చి పంట కోసే సమయంలో క్వింటా ఎండు మిర్చి రూ. 28 వేలు ధర ఉండేది. ప్రస్తుతం క్వింటా రూ. 9 వేల నుండి 13 వేలు మాత్రమే ఉండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మొదటి రకం క్వాలిటీ రూ. 13 వేలు, మిగతా ఎండు మిరపకాయలు రూ. 9 వేలు ధర ఉండడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు రాక చేసిన అప్పులు తీర్చలేక మదన పడుతున్నారు. ఎండు మిరపకాయలను అమ్ముకోవడానికి రైతులు గుంటూరు తదితర సుదూర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. అక్కడ వ్యాపారులు అడిగిన రేటుకు గత్యంతరం లేక ఇవ్వాల్సిన పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోక్క ఎండుమిర్చిని గోడౌన్‌లలో

ఆరబోసిన మిరప

నిలువ ఉంచడానికి తగిన సౌకర్యం లేక వ్యాపారులు అడిగిన ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. గతేడాది క్వింటా రూ. 30 వేల నుండి రూ. 35 వేలు ఉండగా ఈ సారి క్వింటాకు రూ. 15 వేల నుండి రూ. 20 వేల వరకు ధర పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి రూ. 2 లక్షలు పెట్టుబడి పెడితే లక్ష నుండి లక్ష యాభై వేల వరకు మాత్రమే వస్తుందని, ఇంకా లక్ష రూపాయలు రైతులు నష్టపోతున్నారు. కౌలు రైతులు ఎకరానికి రూ. 1 లక్ష 30 వేల నుండి రూ. 1 లక్ష 50 వేల వరకు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఎకరానికి రూ లక్ష రూపాయల పంట నష్ట పరిహారం చెల్లించి మిరప రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

20 ఎకరాలలో మిర్చి పంటను వేసి నష్టపోయా
- అల్లె సురేష్ రెడ్డి, రైతు తిమ్మాపురం

గతేడాది దిగుబడి, అధిక ధర ఉండడంతో ఈ సంవత్సరం 20 ఎకరాలలో మిరప సాగు చేశాను. ఎకరానికి లక్షన్నర పెట్టుబడి పెట్టి సాగు చేస్తే 10 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. ఎకరాకు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లింది.

మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- శ్రీరాముల కష్ణుడు రైతు జోలాపురం

నేను మూడు ఎకరాలలో మిరపను సాగు చేసి తీవ్రంగా నష్టపోయాను. తీవ్ర వర్షాభావ పరిస్థితులు, తెగుళ్లతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. దీనికి తోడు ధర లేదు. ఎకరానికి రూ. 1 లక్ష 50 వేలు పెట్టుబడి పెట్టాను. ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

గెలిపిస్తే ప్రతిరోజూ మంచినీరు అందిస్తా

ప్రజల అండగా పరిశ్రమిస్తా : సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సిపిఎం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. శుక్రవారం ఆయన కల్లూరులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరిగి ఎన్నికల కరపత్రాన్ని పంపిణీ చేస్తూ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ... పాణ్యం నియోజకవర్గంలో ఎవరు ఎన్నిసార్లు అధికారంలో ఉన్నా అభివృద్ధి ఆమడ దూరంగా నిలిచిందన్నారు. అధికారమన్నది ప్రజాసేవకే తప్ప స్వార్థం కోసం కాదన్నారు. పాలకులు నిత్యం అవినీతి అంధకారంలో కూరుకుపోయారన్నారు. దౌర్జన్యాలు, కబ్జాలకు తెగబడ్డారన్నారు. గత పాలకుల వ్యవహారమంతా దోచుకో దాచుకో అన్న చందంగా తయారైందని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేసిన త్యాగశీల చరిత్ర సిపిఎంకే ఉందన్నారు. కర్నూలు నగర నడిబొడ్డులోలో ఉన్న కల్లూరుకు నేటికీ గుక్కెడు నీటికోసం ప్రజలు ఎదురుచూడాల్సిన దుస్థితికి దిగజారిందన్నారు. గతంలో సిపిఎం ఎమ్మెల్యే ఎంఎ గఫూర్ హయాంలో ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా సమ్మర్ స్టోరేస్ ట్యాంకును, నగరంలో అనేక మంచినీటి సరఫరా ట్యాంకులను నిర్మించారన్నారు. జనాభాపెరుగుదలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం కోసం ప్రత్యేక స్థలాన్ని కూడా దూరదృష్టితో గఫూర్ ఏర్పాటు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వైసిపి నాయకులు ప్రజల దాహార్తిని తీర్చే దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. కల్లూరు ప్రజలకు కనీస తాగునీరు లభిస్తోందంటే అది కేవలం సిపిఎం కృషి మాత్రమేనని చెప్పారు. ఇదివరకు ఎన్నికైన పాలకులు కేవలం మాటలు తప్ప చేతల చేసిందేమీ లేదని విమర్శించారు. తనను గెలిపిస్తే కల్లూరుకు ప్రతిరోజు మంచి నీటిని అందించే దిశగా కృషి

ప్రచారం చేస్తున్న పిఎన్ఎం కళాకారులు

చేస్తానన్నారు. కల్లూరు వాసులకు ఉత్తమ వైద్యాన్ని అందించే దిశగా ప్రైమరీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి పాటుపడుతున్నారు. వీధిలైట్ల సమస్యలు డ్రైనేజీ కల్వర్టులను ఏర్పాటు చేసి అభివృద్ధికి అన్ని విధాల పాటుపడతానన్నారు. సిపిఎం త్యాగాలను గుర్తించి తనకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి రాజశేఖర్, ఆనందబాబు, నాయకులు సుధాకరప్ప, రమణమూర్తి, వెంకట రాముడు, శీను, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థికి మద్దతుగా పిఎన్ఎం ప్రచారం

సిపిఎం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ గెలుపును కాంక్షిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు బృందంగా కల్లూరులో ప్రచారాన్ని నిర్వహించారు. పిఎన్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో కళాకారులు డబ్బులు సంకనగట్టి దరువులు వేస్తూ నృత్యం చేశారు. పిఎన్ఎం కళాకారులు పాడిన ఎన్నికల ప్రచార గీతాలు ప్రజలను ఆలోచింపజేశాయి. దరువు, నృత్యాలతో ఎన్నికల ప్రచారం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి నోమేశ్వరి, రాంబాబు, బతుకన్న, సుబ్బరాయుడు, రంగరాజు, నాయకులు బజారన్న, స్వాములు, వెంకటసుబ్బయ్య, తులసిదాసు, సరిత, లక్ష్మి, అక్షయ, కిట్టు, లక్ష్మన్న, మునీంద్ర, సురేశ్, నాగరాజు ప్రభుదాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కె-సింగవరంలో ప్రతి ఇంటికి టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఇంటింటి ప్రచారంలో బొగ్గుల దస్తగిరి

సి-బేలగల్ మండలం కె-సింగవరం గ్రామంలో కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశానుసారం ఇంటింటి ప్రచారంలో కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. దస్తగిరి నాయకులతో కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాన్ని పంపిణీ చేశారు. పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ ...టిడిపి అధికారంలోకి వస్తే తప్పకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గంలో సమస్యలను అధ్యయనం చేసి ప్రజలకు మేలు జరిగేలా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాఘవరెడ్డి, బోయ మల్లేష్, కుర్వ శ్రీనివాసులు, బోయ నారాయణ, కుర్వ నాగేష్, దనమయ్య, సురేష్, మోహన్, బాలు, తిమ్మప్ప, వెంకటేష్, హనుమప్ప, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల, గ్రామ, బూత్ స్థాయి కార్యకర్తలు, టిడిపి జనసేన అభిమానులు,విష్ణుసేన నాయకులు పాల్గొన్నారు.